

అనుదినం.. జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
08 పేజీలు | గురువారం 23 నవంబర్ 2023 | www.navatelangana.com

ప్రభుత్వ మెడికల్ కాలేజీకి కొంగర రోహిత్ భౌతికకాయం అప్పగింత

- బాధను దిగమింగి.. వైద్య విద్యార్థుల కోసం భౌతికకాయం
- నివాళులర్పించిన పలువురు

వార్త మెయిన్ పేజీలో...



బోధన్ ఎమ్మెల్యే షకీల్‌కు నిరసన సెగ

- బీఆర్ఎస్ నాయకులతో కాంగ్రెస్, బీజేపీ నాయకుల వాగ్వివాదం
- పోలీసులు నచ్చజెప్పినా వినకపోవడంతో లాఠీచార్జ్

వార్త మెయిన్ పేజీలో...



వలస ఓటర్లకు గాలం

బంధువులతో సంప్రదింపులు

- ప్రయాణ ఖర్చులతో పాటు ఇతర ఆఫర్లు
- వ్యూహాలకు ప్రతివ్యూహాలు రచిస్తున్న అభ్యర్థులు

8లో...



అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైనా గెలిచి తీరాలని ఆయా పార్టీల అభ్యర్థులు కసరత్తు చేస్తున్నారు. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు పడరానిపాట్లు పడతున్నారు. ప్రత్యర్థుల వ్యూహాలకు ప్రతివ్యూహాలు రచిస్తూ ముందుకు సాగుతున్నారు. తమదైన వ్యూహంతో ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ఇంటింటికీ తిరిగి ఓట్లను అభ్యర్థిస్తున్నారు. ఎన్నికల్లో గెలిపిస్తే ఎలాంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడతామో వివరిస్తున్నారు. తమ పార్టీ రూపొందించి మేనిఫెస్టోను వివరిస్తూనే తమ సొంత ఎజెండా ఏమిటో చెబుతున్నారు. మరో వైపు బాన్సువాడ నియోజకవర్గం నుంచి వివిధ ప్రాంతాలకు ఉపాధి, ఉన్నత చదువులు, ఇతర అవసరాల కోసం వెళ్లిన వారిని సైతం ప్రసన్నం చేసుకుంటున్నారు.

నవతెలంగాణ-నసురుల్లాబాద్

ప్రాజెక్టుల పేర్లు చెప్పి ఓట్లడిగే దమ్ముందా..?

సీఎం కేసీఆర్‌కు టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సవాల్

- ఇందిరమ్మ రాజ్యమంటే గరీబోళ్ల రాజ్యం.. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని వెల్లడి
- నిజామాబాద్ జిల్లా ధర్పల్లిలో ఎన్నికల ప్రచారం

వార్త మెయిన్ పేజీలో...



నవతెలంగాణ-ధర్పల్లి

'రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మతి తప్పి మాట్లాడుతుండో.. మందేసి మాట్లాడుతుండో తెలియదు. 60 ఏండ్లల్లో కాంగ్రెస్ ఏం చేసిందని అంటున్నావ్. కాంగ్రెస్ పార్టీ 60 ఏండ్ల క్రితం నిర్మించిన శ్రీరామ్‌సాగర్ లాంటి అనేక ప్రాజెక్టులు కట్టి రైతాంగానికి సాగునీరిచ్చింది. మేం కట్టిన ప్రాజెక్టుల పేర్లు చెప్పి ప్రజలకు ఓట్లు అడుగుతాం. నీవు కట్టిన కాళేశ్వరం, మేడిగడ్డ ప్రాజెక్టుల పేర్లు చెప్పి ప్రజలకు ఓట్లు అడిగే దమ్ముందా.' అంటూ టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి సీఎం కేసీఆర్‌కు సవాల్ విసిరారు. బుధవారం నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన ఎన్నికల బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు.



కౌంటింగ్‌కు ఇబ్బందులుండొద్దు

- జిల్లా ఎన్నికల అధికారి రాజీవ్‌గాంధీ హనుమంత
- సెంటర్ల వద్ద ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, సీపీ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఎన్నికల కౌంటింగ్‌కు ఎలాంటి ఇబ్బందులుండొద్దని జిల్లా ఎన్నికల అధికారి రాజీవ్‌గాంధీ హనుమంతు అన్నారు. ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా ఓట్ల లెక్కింపు కేంద్రాలుగా గుర్తించబడిన నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర, బాలికల పాలిటెక్నిక్ కళాశాలలను బుధవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగేనవార్, అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డితో కలిసి పరిశీలించారు.నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బోధన్, ఆర్మూర్, బాల్కొండ, బాన్సువాడ అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు, మిగతా 2లో...


ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్, సీపీ

సీఎం కేసీఆర్‌తోనే కామారెడ్డి మరింత అభివృద్ధి

- ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్

నవతెలంగాణ-దోమకొండ

సీఎం కెసిఆర్‌తోనే కామారెడ్డి నియోజకవర్గం మరింత అభివృద్ధి సాధ్యమని ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్ అన్నారు. బీబీపేట్ మండలంలోని ఇస్సనగర్, ఉప్పర్‌పల్లి, మల్కాపూర్, తుజల్‌పూర్, శేరి బీబీపేట గ్రామాలలో బీజేపీ కామారెడ్డి అసెంబ్లీ అభ్యర్థి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు తరపున గ్రామాలలో పర్యటించి రోడ్ షో నిర్వహించి బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ.. మిగతా 2లో...


ప్రచారంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్

సీఎం కేసీఆర్‌తోనే కామారెడ్డి మరింత అభివృద్ధి

• మొదటిపేజీ తరువాయి

సీఎం కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తరువాత సీఎం కెసిఆర్ ప్రజల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్నారని, దేశంలోనే ఎక్కడా లేని విధంగా అనేక పథకాలు తీసుకొచ్చిన ఘనత సీఎం కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. ఎన్నికలు వచ్చినందున కాంగ్రెస్, బీజేపీ నాయకులు గ్రామాలలో అసత్య ఆరోపణలు చేస్తున్నారని వారి మాటలు నమ్మవద్దని కోరారు. రైతుల సంక్షేమానికి రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్న సీఎం కేసీఆర్ కావాలో.. మూడు గంటల కరెంట్ ఇచ్చే రేవంత్‌రెడ్డి కావాలో ప్రజలు, రైతులు ఆలోచించాలన్నారు. రాష్ట్రంలో మహిళలకు త్వరలోనే ఆసరా పించన్లు, రైతులకు రైతుబంధు పెంచుతామన్నారు. కామారెడ్డి నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న సీఎం కెసిఆర్ భారీ మెజార్టీతో గెలిపించాలని, కెసిఆర్‌ను గెలిపిస్తే కామారెడ్డి మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్మన్ ప్రేమ్‌కుమార్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తిమ్మయ్యగారి సుభాష్‌రెడ్డి, డిసిఎంఎస్ వైస్ చైర్మన్ ఇంద్ర సేన రెడ్డి, ఎంపీపీ బాలమణి, వైస్ ఎంపీపీ రవీందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు వెంకట్ గౌడ్, రైతుబంధు అధ్యక్షుడు నాగరాజుగౌడ్, సర్పంచులు ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, పార్టీ అధ్యక్షులు, మహిళ కార్యకర్తలు సీనియర్ నాయకులు, గ్రామాల ప్రజలు, వివిధ నాయకులు పాల్గొన్నారు.

కారు గుర్తుకే ఓటు వేయాలి..

కామారెడ్డి నియోజకవర్గం భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి సీఎం కేసీఆర్‌ను గెలిపించాలని కోరుతూ దోమకొండ మండల కేంద్రంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి సభ్యుడు తిరుమల్‌గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం చేపడుతున్న సంక్షేమ పథకాలు వివరించామని, పేద బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. భారీ మెజారిటీతో సీఎం కేసీఆర్‌ను గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శారద నాగరాజ్, సర్పంచ్ అంజలి, నాయకులు నల్లపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్, బిజెపి నాయకులు



కాంగ్రెస్‌లో చేరిన పలువురు

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని కంచర్ల గ్రామానికి చెందిన 200 మంది బిఆర్ఎస్, బిజెపి నాయకులు కార్యకర్తలు టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జగన్ రెడ్డి సమక్షంలో బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే భిక్కనూరు పట్టణంలోని టిడిపి పార్టీకి చెందిన మాజీ సర్పంచ్ తులసి మైపాల్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జి నేరెళ్ల శారద ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి కామారెడ్డి నుంచి పోటీ చేస్తున్నందున భారీ మెజార్టీతో గెలిపించి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుదర్శన్, పట్టణ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ బల్యాల రేఖ, లింబాద్రి, మోహన్ రెడ్డి, సిద్దా గౌడ్, కాంగ్రెస్ పార్టీ కంచర్ల గ్రామ అధ్యక్షులు సాయ గౌడ్, రెడ్డి సంఘం మండల ఉపాధ్యక్షులు రాంరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

జోరుగా ఎమ్మెల్యే హనుమంత్ షిండే ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న హన్మంత్‌షిండే

నవతెలంగాణ-బిచ్కుంద

బిచ్కుంద మండల కేంద్రంలో ఎమ్మెల్యే హనుమంత్ షిండే తన అనుచరులతో కలిసి జోరుగా ప్రచారం నిర్వహించారు. ముందుగా మండల కేంద్రంలోని 13, 14, 15, 16 వార్డులలో భద్రాలతాండాలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తూ ప్రధాన వీధుల గుండా ప్రచారం కొనసాగించారు. బుధవారం మండల కేంద్రంలో సంత ఉండడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొనగా గత పది సంవత్సరాల్లో గ్రామాల్లో చేసిన అభివృద్ధి మండల కేంద్రంలో చేసిన అభివృద్ధి వివరిస్తూ ప్రచారం కొనసాగింది. జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ ప్రచారంలో పాల్గొని టిఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం కొనసాగిస్తున్న సంక్షేమ పథకాలను వివరించి సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకోవాలని కారు గుర్తుకు ఓటు వేసి హనుమంత్ షిండే గెలిపించాలని కోరారు. బస్టాండ్ ప్రాంతంలో పెద్ద ఎత్తున బాణాసంచాలు కాల్చి కార్యకర్తలు నాయకులు భీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే హనుమంత్ షిండేను ఏంపీ బీబీ పాటిల్ ను ఘన స్వాగతం పలుకుతూ ప్రచారం కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అశోక్ పటేల్, జెడ్పిటిసి భారతి రాజు,ఏఎంసి చైర్మన్ నాగనాథ్ పటేల్, రైతు సహకార సంఘం అధ్యక్షులు శ్రీహరి బాలాజీ, నాయకులు దర్పల్ అశోక్, బసవరాజ్ పటేల్, బొమ్మల లక్ష్మణ్, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు

ఓటు వజ్రాయుధం

• ఎన్నికల రిటర్నింగ్ అధికారి వినోద్ కుమార్

నవతెలంగాణ-ఆర్మూర్

ఓటు ఒక వజ్రాయుధం" అని ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి వినోద్ కుమార్ తెలిపారు. పట్టణంలో బుధవారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రచార వాహనాన్ని జండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు బాధ్యత అని, ఇలాంటి విషయాలు ప్రజల్లోకి తీసుకెళ్తున్న రోటరీ సభ్యులను అభినందిస్తున్నానని తెలిపారు. నవంబర్ 30 న ఓటు హక్కు వినియోగంచుకావాలని అన్నారు. రోటరీ అధ్యక్షుడు గోపి కృష్ణ మాట్లాడుతూ ఓటు హక్కు ద్వారా మన దేశ భవితను మార్చుకోవచ్చని, అది మనందరి భాధ్యతని అన్నారు. కార్యక్రమంలో సెక్రటరీ తులసి, కోశాధికారి లక్ష్మి నారాయణ,కాంతి గంగారెడ్డి, పుష్పకర్ రావు, దాము, శ్రీధర్, శశి, రాము, రాజు, తదితరులు పాల్గొన్నారు.

బాలుని మృతి

• గొంతు నొప్పితో నాలుగు రోజులుగా తిండి లేదు • బాల్కొండలో విషాద ఘటన

నవతెలంగాణ-బాల్కొండ

బాల్కొండ మండలం పరిధిలోని ఇత్వార్ పేట్ గ్రామంలో ఇటుకల బట్టిలో పనిచేసే ఐదు సంవత్సరాల బాలుడు మంగళవారం అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుని తండ్రి నరేష్ వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ నెల్లూరు జిల్లా చెన్నై పాలెం గ్రామానికి చెందిన నరేష్ తన కుమారుడు చందు(5) సంవత్సరాలతో కలిసి ఇత్వార్‌పేట్‌కు వచ్చాడు. 20 రోజుల నుండి ఇటుక బట్టీలో పనిచేస్తున్నారు. నాలుగు రోజుల నుండి బాలునికి గొంతు



బాలుడి మృతదేహం

నొప్పి ఉండడంతో అనారోగ్యంతో సరిగా ఆహారం తినడం లేదు. ఒక ప్రైవేట్ ఆర్ఎంపి వద్ద నాలుగు రోజులుగా చికిత్స తీసుకున్నాడు. అనంతరం చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వద్దకు వచ్చేటప్పుడు చనిపోయాడు. మృతదేహం తరలించడానికి కూడా వారి వద్ద డబ్బులు లేవు. ప్రభుత్వాసుపత్రి వద్ద స్థానికులు గమనించి తమకు తోచిన ఆర్థిక సాయం చేసి మృతదేహాన్ని ఆటోలో తరలించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు తెలిపారు.

కౌంటింగ్‌కు ఇబ్బందులుండొద్దు

• మొదటిపేజీ తరువాయి

ఎన్నికల సామాగ్రి పంపిణీ, పోలింగ్ ముగిసిన అనంతరం ఈవీఎంలను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద చేపడుతున్న ఏర్పాట్లు, వసతులను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. రవాణా, పార్కింగ్ సదుపాయాలతో పాటు, భద్రతాపరమైన అంశాలను నిశితంగా పరిశీలిస్తూ, అవసరమైన మార్పులు, చేర్పులు యుద్ధప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.



అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్

ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, తాగునీరు, విద్యుత్, కౌంటింగ్ టేబుల్స్, కౌంటర్లు, ఇతర అన్ని ఏర్పాట్లను చక్కబెట్టాలని సూచించారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద సిసి కెమెరాలతో పర్యవేక్షిస్తూ బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపు విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బందికి, అభ్యర్థులు, ఏజెంట్లకు రాకపోకల కోసం వేర్వేరు మార్గాలతో బారికేడ్లను ఏర్పాటు చేయాలన్నారు. నియోజకవర్గాల వారీగా కౌంటింగ్ ఏజెంట్లు వచ్చేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, ప్రతి ఒక్కరికి నిర్దేశించిన మార్గాలను సూచిస్తూ అవసరమైన చోట్ల సూచిక బ్యానర్లు ఏర్పాటు చేయాలని, వారు ఆ మార్గాల మీదుగానే రాకపోకలు సాగించేలా పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ సూచించారు. పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు కోసం తగిన ఏర్పాట్లు చేయాలని, ప్రతి కౌంటింగ్ హాల్‌కు మెటల్ మెష్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ హాల్‌లలో వాటర్ లీకేజీలు లేకుండా చూసుకోవాలని, అగ్ని ప్రమాదాలు వంటి వాటికి ఆస్కారం లేకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, అన్ని చోట్ల విద్యుత్ వసతి, ఫ్యాన్లు, లైట్లు పని చేస్తున్నాయా లేదా అన్నది పక్కాగా నిర్ధారణ చేసుకోవాలని తన వెంట ఉన్న ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, ట్రాన్స్కో, అగ్నిమాపక శాఖ అధికారులకు సూచించారు. ఎన్నికల్లో అత్యంత కీలకమైన పోలింగ్, తదనంతరం చేపట్టే కౌంటింగ్ ప్రక్రియలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆ దేశించారు. కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ ఎ ం.మకరందు, అదనపు డీసీపీ జయరాం, నిజామాబాద్ ఏ.సీ.పీ కిరణ్ కుమార్, పాలిటెక్నిక్ కళాశాలల ప్రిన్సిపాల్స్ బి .నరేష్, శ్రీరాంకుమార్, ఎన్నికల విభాగం అధికారులు ఉన్నారు.

డబ్బు, మద్యం పంచబోమని ప్రమాణం చేస్తారా..?

• బీఎల్ఎఫ్ ప్రచారం



ప్రచారం చేస్తున్న బీఎల్ఎఫ్ అభ్యర్థి

నవతెలంగాణ కామారెడ్డి/దోమకొండ

ప్రస్తుతం ఎన్నికల్లో పోటీ చేస్తున్న నాయకులు డబ్బు, మద్యం పంచబోమని దేవుని ముందు ప్రమాణం చేస్తారా? అని బీఎల్ఎఫ్ కామారెడ్డి నియోజకవర్గ అభ్యర్థి సిరిగాధ సిద్ధిరాములు అన్నారు. బుధవారం ఆయన ఎన్నికల ప్రచా రంలో భాగంగా దోమకొండ మండలం గొట్టి ముక్కల గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్యుడు పోటీ చేయాలంటే భయపడే పరిస్థితి నెలకొందని అన్నారు. 93 శాతం ఉన్న మనం మన ఓట్లు మనమే వేసుకుందామని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

బీబీపేట్ మండలంలో..

బీబీపేట్ మండల కేంద్రంలో బిఎల్ఎఫ్ నాయకులు ఎన్నికల ప్రచారం చేపట్టారు.

బీఆర్ఎస్, బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-ధర్పల్లి

మండలకేంద్రంలో బుధవారం నిర్వహించిన టీపీసీసీ అధ్యక్షులు రేంవంత్ రెడ్డి సభ సందర్భంగా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు పెద్దఎత్తున కాంగ్రెస్‌లో చేరారు. ఆయా పార్టీల్లో క్రియాశీలకంగా కొనసాగుతున్న నాయకులు భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. నియోజక వర్గంలోని జక్రాన్‌పల్లి, సిరికొండ, ధర్పల్లి మండలాలకు చెందిన అధికార పార్టీకి చెందిన నాయకులు ఉప సర్పంచులు, మండల ఉపాధ్యక్షులు, డైరెక్టర్లు, చురుకైన కార్యకర్తలు భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ క్యాడర్ ఈసారి ఎలాగైనా తమ పార్టీ అభ్యర్థిని గెలిపించుకునే దిశగా నాయకులూ పని చేస్తున్నారు. ఏదేమైనప్పటికీ మరో వరం రోజుల్లో జరగనున్న ఎన్నికల్లో ప్రజలు ఎవరి వైపు ఉంటారో తేలిపోతుంది.

అమరవీరుల ఆశయాలు నెరవేర్చాలంటే

బీఆర్ఎస్‌ను ఓడించాలి

- ఎస్ఎఫ్ఐ తెలంగాణ యూనివర్సిటీ కమిటీ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ రాష్ట్రం నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో విద్యార్థుల , ఉద్యమకారుల బలిదానాలతో ఏర్పడ్డ తెలంగాణ నేడు నీళ్లు, నిధులు, నియామకాలు కల్వకుంట్ల వంశానికి పోతున్నాయని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ యూనివర్సిటీ అధ్యక్షుడు ప్రసాద్ అన్నారు. బుధవారం తెలంగాణ యూనివర్సిటీ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బంగారు తెలంగాణ చేస్తా అన్న కేసీఆర్‌ని అందరూ కలిసి సీఎం సీటులో కూర్చోబెడితే నేడు తెలంగాణాను నిజాంలా పాలిస్తున్నాడని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డాక కనీసం ఒక ప్రభుత్వ యూనివర్సిటీ కూడా ఏర్పాటు చేయలేదని, విద్యార్థులకు ఇచ్చే స్కాలర్షిప్ సకాలంలో చెల్లించకుండా, పదవ తరగతి నుంచి గ్రూప్స్ పరీక్షల వరకు పేపర్ లీకులు చేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ యూనివర్సిటీలను బలోపేతం చేయాల్సింది పోయి ప్రైవేటు యూనివర్సిటీల బిల్లులు పాస్ చేస్తూ మంత్రులకు ఎమ్మెల్యేలకు విద్యావ్యవస్థని అమ్ముకుంటున్నాడని ఆరోపించారు. తెలంగాణను బంగారు తెలంగాణగా తీర్చిదిద్దాలి అంటే కల్వకుంట్ల వంశం చేతుల్లో బలైపోతున్నటువంటి తెలంగాణను కెసిఆర్ నీ గద్దె దించి విముక్తి కల్పించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ సహాయ కార్యదర్శి దినేష్, ఉపాధ్యక్షులు చిత్రం సభ్యులు ప్రవీణ్, నవీన్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

570 కేసులు నమోదు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లాలో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నిజామాబాద్ జిల్లా ఎక్సైజ్‌శాఖ ఎలక్షన్ షెడ్యూల్ విడుదలైనప్పటి నుండి నేటి వరకు 570 కేసులు నమోదుచేసి 233 మందిని అరెస్టు చేసి 2,24,59,664రూపాయల విలువైన 1,42,149 లీటర్ల మద్యాన్ని ఇతర మత్తు పదార్థాలను 43 వాహనాలను సీజ్ చేసినట్లు నిజామాబాద్ జిల్లా ఎక్సైజ్ సువరింటెండెంట్ కే.మల్లా రెడ్డి బుధవారం ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో 42 కేసుల నమోదు చేసి-20 మందిని అరెస్ట్‌చేసి 26,28,013 రూపాయల విలువైన మధ్యాన్ని, నాలుగు వాహనాలను సీజ్ చేశారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో 189 కేసుల నమోదు చేసి 77 మందిని అరెస్ట్ చేసి 52,59,285 రూపాయల విలువైన మధ్యాన్ని 12 వాహనాలను సీజ్ చేశారు. బోధన్ నియోజకవర్గంలో 74కేసులు నమోదుచేసి 34 మందిని అరెస్టు చేసి 62,0 2,559 రుపాయల విలువైన మద్యాన్ని 8 వాహనాలను సీజ్ చేశారు. ఆర్మూర్ నియోజకవర్గంలో 65 కేసులు నమోదుచేసి 33 మందిని అరెస్ట్ చేసి 24,41,093 రూపాయల విలువైన మద్యాన్ని 6 వాహనాలను సీజ్ చేయడం జరిగింది. బాల్కొండ నియోజకవర్గంలో 147 కేసులు నుమోదు చేసి 54 మందిని అరెస్టు చేసి 37,42,372 రూపాయల విలువైన మద్యాన్ని 10 వాహనాలను సీజ్ చేశారు. బాన్సువాడ నియోజకవర్గంలో 53 కేసులు నమోదు చేసి 15 మందిని అరెస్ట్‌చేసి 21,86,341 రూపాయల విలువైన మద్యాన్ని 3 వాహనాలను సీజ్ చేయడం జరిగింది. పోలింగ్ తేదీ సమీపిస్తున్న నేపథ్యంలో ఓటర్లను ప్రభావితం చేయడానికి మద్యాన్ని ఉపయోగించే అవకాశం ఉంది కాబట్టి ఎక్సైజ్‌శాఖ నిరంతరం రాత్రిపగలు ప్రత్యేక బృందాలతో నిఘా పెట్టి కట్టడి చేస్తున్నామని ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించుటకు ఎక్సైజ్ శాఖ కృషి చేస్తుందని ఎక్సైజ్ సువరింటెండెంట్ కే. మల్లారెడ్డి తెలిపారు.

యూనివర్సిటీలోని కళాశాలలో రక్తదాన శిబిరం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ యూనిట్స్ (1,2,3,4), చీఫ్ వార్డెన్ ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం రక్తదాన శిబిరాన్ని బుధవారం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం .యాదగిరి, ముఖ్యఅతిథిగా హాజరై రక్తదాన శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ అన్ని దానాల కెల్లా రక్తదానం గొప్పదని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి ఈ రక్తదానం వెలకట్టలేనంత గొప్పగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ సిహెచ్. ఆరతి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తే ఆరోగ్యం బాగుంటుందని వివరించారు. ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ప్రొఫేసర్

కే రవీందర్ రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి పేదలకు సేవలందించాలని పేర్కొన్నారు. చీఫ్ వార్డెన్ ఐలేని మహేందర్ మాట్లాడుతూ ఈ రక్తదాన శిబిరంలో హాస్టల్ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనడం ఆనందకరంగా ఉందని అన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్. బి. స్రవంతి, డాక్టర్ ఎన్. స్వప్న, అసిస్టెంట్ రిజిస్ట్రార్ విజయలక్ష్మి, సూపరిండెంట్ ఉమారాణి, వార్డెన్లు గంగ కిషన్, కిరణ్, డాక్టర్ దత్తారి తదితరలు పాల్గొన్నారు.

సవాలుని స్వీకరించలేక తోక ముడిచిన ప్రశాంత్ రెడ్డి

- కర్ణాటక ఎమ్మెల్యే ప్రదీప్ ఈశ్వర్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి



తను విసిరిన సవాలును మంత్రి ప్రశాంత్ రెడ్డి స్వీకరించలేక తోక ముడిచారని కర్ణాటక ఎమ్మెల్యే ప్రదీప్ ఈశ్వర్ అన్నారు. తాను విసిరిన సవాలు ప్రకారం బుధవారం ఆయన వేల్పూర్ లోని అంబేద్కర్ చౌరస్తాకు చేరుకొని ప్రశాంత్ రెడ్డిని అక్కడికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి ప్రశాంత్ రెడ్డి అక్కడికి రాక తోక ముడిచారని ఎమ్మెల్యే తెలిపారు. ఇప్పటికైనా ప్రశాంత్ రెడ్డి అసత్య ఆరోపణలు మానుకొని బాల్కొండ నియోజకవర్గ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అభివృద్ధి పేరు మీద ఓటు అడిగే దమ్ము కేసిఆర్ ప్రశాంత్ రెడ్డిలకు లేదని కర్ణాటక మీద పడి ఏడుస్తున్నారని విమర్శించారు. ప్రశాంత్ రెడ్డిని బాల్కొండ ప్రజలు డిపాజిట్లు రాకుండా ఓడించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని, బాల్కొండ నియోజకవర్గంలో ముత్యాల సునీల్ కుమార్ బంపర్ మెజారిటీతో గెలుస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

బాలల హక్కులను కాపాడాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

బాలల హక్కులను కాపాడాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మీ అన్నారు. జిల్లా మహిళ సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో నిజామాబాద్ అర్బన్ పరిధిలో పద్మనగర్ ఎల్జిఎస్ లెర్నర్ స్కూల్‌లో అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి ఐసి డిఎస్ సూపర్వైజర్ విజయ లక్ష్మి పాల్గొని బాలల హక్కుల గురించి వివరించారు. డిహెచ్ఈ డబ్ల్యూ లింగ నిపుణురాలు కవిత ఆర్థిక అక్షరాస్యత నిపుణురాలు పుష్ప, సిపిఓ ఐసిడిఎస్ గణేష్, సాయిలు సోషల్ వర్కర్, చైల్డ్ లైన్ సౌజన్య కౌన్సిలర్, అంగన్వాడి టీచర్స్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాకు వీల్ చైర్లు



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

భారత ఎన్నికల సంఘం ఆదేశాల అనుసారం వికలాంగులు, సీనియర్ సిటిజన్లు ఓటు వేయడానికి నిజామాబాద్ జిల్లాలోని అన్ని పోలింగ్ ప్రదేశాలకు వీల్ చైర్లను బుధవారం పంపించారు. నిజామాబాద్ జిల్లా లో 833 పోలింగ్ ప్రదేశాల్లో 248 వీల్ చైర్లు, గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీలలో ఉన్నాయని, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్, తెలంగాణ వికలాంగుల కోఆపరేటివ్ కార్పొరేషన్, హైదరాబాదు వారు 675 వీల్ చైర్లు నిజామాబాద్ జిల్లానకు సరఫరా చేశారని చెప్పారు. కలెక్టర్ ఆదేశాల మేరకు అవసరమైన పోలింగ్ ప్రదేశాలకు వీల్ చైర్లు సరఫరా చేస్తారని పంచాయతీ అధికారి జయసుధ తెలిపారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరిన యువజన సంఘం సభ్యులు

నవతెలంగాణ-ముప్కాల్

మండలంలోని నల్లూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీల యువజన సంఘం నాయకులు బుధవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల ప్రశాంత్ రెడ్డి వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి పను లు, ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, మరోవైపు బాల్కొండ నియోజకవర్గంలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులకు ఆకర్షి తులై పార్టీలో చేరినట్లు యువజన సంఘం నాయకులు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సామ వెంకట్ రెడ్డి, నల్లూర్ గ్రామ ఎంపీటీసీ సభ్యులు సత్యనారా యణ, నవీన్, జోగు నర్సయ్య, భూమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన సంఘం సభ్యులు

గడిల శ్రీ రాములు కాంగ్రెస్ పార్టీలో చేరిక

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఒలింపిక్ జిల్లా అధ్యక్షులు గడీల శ్రీరాములు బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. నిజామాబాదు అర్బన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు ఆయన తెలిపారు. శ్రీరాములుకి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

యూనివర్సిటీ ఐక్యూఏ సి డైరెక్టర్‌గా అడికే. నాగరాజుకు నియామకపు ఉత్తర్వులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీలో కెమిస్ట్రీ డిపార్ట్మెంట్ కి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అడికే.నాగరాజు ఐ క్యు ఏసి డైరెక్టర్ గా

తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వాకాటి కరుణ దేశాలనుసారం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం. యాదగిరి బుధవారం నియామకపు ఉత్తర్వులను అందజేశారు. డాక్టర్ నాగరాజ్ గతంలో పరీక్షల నియంత్రణ అధికారిగా, అసిస్టెంట్ కంట్రోలర్ గా అడిషనల్ కంట్రోలర్ గా, యూనివర్సిటీ కాలేజ్ ప్రిన్సిపాల్ గా మరియు ఫార్మస్యూటికల్ కెమిస్ట్రీ డిపార్ట్మెంట్ కి హెడ్ గా, బిఓఎస్ గా సమర్థ వంతంగా విధులు నిర్వహించారు. ఈ నియామకం పట్ల అధ్యాపకులు డాక్టర్ సాయిలు, డాక్టర్ బాలకిషన్, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

కాంగ్రెస్‌పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

• కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు తెలిపిన నాయకులు



వినయ్‌రెడ్డికి మద్దతు తెలిపిన గాంధీ భవన్ నాయకులు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి వినయ్ రెడ్డికి మద్దతుగా బుధవారం హైదరాబాద్ గాంధీ భవన్‌కు చెందిన నాయకులు హాజరై ప్రచారం చేశారు. సోనియా గాంధీ రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ కాంగ్రెస్ అభ్యర్థిగా వినయ్ రెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ప్రజలు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరారు. సికింద్రాబాద్ మారేడ్‌పల్లి గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ కమిటీ ఎక్స్ వైస్ ప్రెసిడెంట్ ఆర్కట్ జగన్, వెంగల్ రావు, సీనియర్ కాంగ్రెస్ మాజీ నాయకుడు చాకో, ప్రసాద్, నవీన్, అజయ్, నాని పాల్గొన్నారు.

ఆ పార్టీల మాటలు వింటే గోసపడ్తం

• అభివృద్ధి, సంక్షేమ పథకాలే గెలుపునకు నాంది • ప్రచార సభలో బాజిరెడ్డి గోవర్ధన్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఆపార్టీలా మాటలు వింటే మోసపోయి గోసపడ్తమని, అభివృద్ధి సంక్షేమ పథకాలే గెలుపునకు నంది అని ప్రజలు, గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నింటినీ ఖచ్చితంగా అమలు చేసి తీరుతామని ఎలాంటి అనుమానాలకు తావు లేదని, పేదలకు కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఇస్తున్న ఉత్తుత్తి హామీలు అమలుకు నోచుకోవని, వారివి మోసపూరిత వాగ్దానాలని బీఆర్ఎస్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ఆన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం డిచ్‌పల్లి మండలంలోని ధర్మారం(బి) గ్రామంలో పాల్గొని మాట్లాడారు. సీసీ రోడ్లు, కమ్యూనిటీ భవనాలు, పాఠశాల ప్రహరీగోడ తదితర పనుల అభివృద్ధి కోసం సిఎం కేసీఆర్తో మాట్లాడి నాలుగున్నర కోట్ల మేర నిధులను ఇప్పించామని గుర్తు చేశారు. ధర్మారం(బి) గ్రామంలో మిగిలిపోయి ఉన్న కొద్దిపాటి పనులను అధికారంలోకి వచ్చిన వెంటనే పూర్తి చేసే బాధ్యత తనపై ఉందన్నారు. నగరం నుండి మొదలుకొని నాగ్పూర్ గేటు వరకు సెంట్రల్ లైటింగ్, డబుల్ రోడ్డు, డివైడర్ నిర్మాణం చేశామని, ధర్మారం నుండి మెంట్రాజ్పల్లి వరకు డబుల్ రోడ్డు నిర్మాణం పూర్తి చేయటం జరిగిందన్నారు. ధర్మారం గ్రామంలో ఇల్లు లేని వారికి స్థలాలు అందజేస్తామన్నారు. స్థలాలు ఉన్న వారందరికీ గృహ లక్ష్మి నుండి నిధులు అందజేస్తామని తెలిపారు.

రాష్ట్రం వచ్చాక రైతులకు 24 గంటల పాటు ఉచిత విద్యుత్ అందించిన ఘనత సిఎం కేసీఆర్కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని, వారు చేసిందేమి లేదని, కానీ బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధి చేస్తూ ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందజేశామన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి జరగని అభివృద్ధి బీఆంఎస్ ప్రభుత్వ హయాంలోనే జరిగిందని, 1200 కు ఉన్న గ్యాస్ సిలిండరు 400లకే అందించడం రుగుతుందన్నారు. గతంలో విద్యుత్ సరఫరా లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుండే వారని, ప్రస్తుతం పంటల దిగుబడి పెరిగి ప్రభుత్వమే పంటలను కొనుగోలు చేస్తుందన్నారు. ఈ సందర్భంగా మహిళలు మంగళహారతులు, బోనాలతో డప్పు వాయిధ్యాల మధ్య బాజిరెడ్డికి ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో పార్టీ రూరల్ ఇన్చార్జి వీ గంగాధర్ గౌడ్, పార్టీ అధ్యక్షులు చింత శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ పత్తి మమత ఆనంద్, కమ్మ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కలగర శ్రీనివాసరావు, పార్టీ నాయకులు నాగార్జున, యువ నాయకులు పృథ్వీ రాజ్, రామకృష్ణ, సోమనాథ్, సాయిబాబా, సాయన్న, ఇర్ఫాన్, బాబా, పద్మరావు, సాయిలు, శక్కరి కొండ కృష్ణ, సురేష్, మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో మాట్లాడుతున్న బాజిరెడ్డి గోవర్ధన్

మున్నూరు కాపులు మద్దతు ఇవ్వండి

• అర్బన్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి షబ్బీర్



మున్నూరుకాపు సంఘం ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న షబ్బీర్‌అలీ

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ అర్బన్‌లో మున్నూరుకాపు సంఘం ఆత్మీయ సమ్మేళనంలో బుధవారం నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి షబ్బీర్ అలీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మున్నూరుకాపు సంఘం సభ్యులు తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. నిజామాబాద్ అభివృద్ధికి తమ వంతుగా కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో నిజామా బాద్ నగర మాజీ మేయర్ ధర్మపురి సంజయ్‌తోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురేందర్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మున్నూరుకాపు సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రంతో కేసీఆర్ కుటుంబానికే లబ్ధి

• పేదల ఆర్థిక పరిస్థితులు మెరుగుపడే అభివృద్ధి చేయలేదు
• కార్నర్ మీటింగ్‌లో కాంగ్రెస్ పార్టీ అర్బన్ అభ్యర్థి



ప్రచారంలో మాట్లాడుతున్న షబ్బీర్‌అలీ

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ అర్బన్ అభ్యర్థి, మాజీ మంత్రి షబ్బీర్‌అలీ వర్ని చౌరస్తా, ఇంద్రాపూర్ కాలనీలో కార్నర్ మీటింగ్ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో యువకులను రెచ్చగొట్టి వారి ప్రాణాలు బలి తీసుకున్నారు. కాని లబ్ధి మాత్రం కేసిఆర్ కుటుంబ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు పొందారని తెలిపారు. పోరాటాలతో వచ్చిన తెలంగాణలో కేసీఆర్ కుటుంబం రాజభోగాలు అనుభవిస్తోందన్నారు. వారి ఎమ్మెల్యే పట్టణంలోని వనురులన్నీ దోచేసి ప్రజలను పట్టించుకోకుండా భూ బకాసురుడిలా పేదల భూములు లాక్కుంటున్నాడని విమర్శించారు. కమిషన్లు వచ్చే పనులు తప్ప పేదలకు ఉపయోగపడే పనులు మాత్రం చేయడని, నిజామాబాద్ పట్టణం అభివృద్ధిలో 15 సంవత్సరాలు వెనకకు వెళ్లిపోయిందని అన్నారు. పట్టణంలో ఎక్కడ చూసినా శాశ్వత అభివృద్ధి జరగలేదని, పేదలను పేదలుగానే ఉంచి వారికి పెన్షన్లు ఇచ్చి వారిని దాంతోనే సంతృప్తి పరిచారని తెలిపారు. పెన్షన్ ఈ చేతితో ఇచ్చి నిత్యవసరాల సరుకుల ధరలు పెంచి వంటగ్యాస్ ధర 1200 చేసి లూటీ చేశారని అన్నారు. పేదల ఆర్థిక పరిస్థితులు పెరిగే ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదని, విద్యా ఉద్యోగ ఉపాధి, పరిశ్రమలు తీసుకురాలేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ హామీలతో ఇంటింటికి పోతామని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఒక్క ఇళ్లు కట్టించి ఇవ్వలేదని, కాంగ్రెస్ పాలనలో ఇచ్చిన ఇండ్లు మాత్రమే వున్నాయని అన్నారు. తమ పార్టీ ఆరు గ్యారెంటి హామీలే కాకుండా ప్రజలకు ఉపయోగపడే మేనిఫెస్టో, బిసీ డిక్లరేషన్, మైనార్టీ డిక్లరేషన్. మహిళా డిక్లరేషన్. దళిత గిరిజన డిక్లరేషన్‌తో ముందుకు పోతామని తెలిపారు. లోకల్‌లో ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉంటానని షబ్బీర్ అలీ అన్నారు.

మరోసారి దీవిస్తే మరింత అభివృద్ధి చేస్తా

• బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గణేష్ బిగాల

నవతెలంగాణ-కంఠేశ్వర్

బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గణేష్ బిగాల 23, 6వ డివిజన్లలో పద్మానగర్, హనుమాన్ నగర్, వినాయక్ నగర్‌లలో ఎన్నికల ప్రచారం నిర్వహించి కారు గుర్తుకి ఓటు వేసి మరోసారి ఆశీర్వదించాలని బుధవారం ప్రజలను కోరారు. నిజామాబాద్ నగర అభివృద్ధి మీ ముందే కళ్ళ ముందే ఉందని, ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదర్శనీయమైన పాలనలో ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు అందించామన్నారు. నిజామాబాద్ నగరంలో శాంతి యుత వాతావరణం కల్పనకు మొదటి ప్రాధాన్యతనిచ్చామన్నారు. తద్వారా ప్రముఖ కంపెనీలు నిజామాబాద్ నగరానికి వచ్చాయని తెలిపారు. ఐటి హబ్ నిజామాబాద్ నగరానికి మణి హారంగా మారి, స్థానిక యువతకు సాఫ్ట్‌వేర్ కొలువులు అందించామన్నారు. ఎల్లమ్మగుట్ట రైల్వే కమాన్ వద్ద ఆర్‌యూబి నిర్మాణంచేసి నగర ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు తీర్చామన్నారు. ఆధునిక సదుపాయాలతో వైకుంఠధామాలు నిర్మాణం చేసి అందుబాటులోకి తెచ్చామన్నారు. మరొకసారి కారు గుర్తుకి ఓటువేసి దీవిస్తే నిజామాబాద్ నగరాన్ని మరింత అభివృద్ధి చేయడంతోపాటు మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ మేయర్ ఆకుల సుజాత శ్రీశైలం, కార్పొరేటర్లు మల్లేష్ యాదవ్, ఉమారని శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు గుజేటి వెంకట నర్సయ్య, పాల్తీ రవి కుమార్, కులచారి సంతోష్, పుట్ట రాజేష్, చిన్నం గంగారెడ్డి, పాక సురేష్,రమన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బిగాల గణేష్‌గుప్తా

లౌకిక వాదులకు ఓటు వేయాలి

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్ బాబు

నవతెలంగాణ-ఆర్మూర్

మతోన్మాద పార్టీలను ఓడించాలని, లౌకిక వాదులకు ఓటు వేయాలని సీపీఐ (ఎం) నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రమేష్ బాబు అన్నారు. పట్టణంలోని సీపీఎం కార్యాలయం శాస్త్రి నగర్‌లో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం కూతాడి ఎల్లయ్య అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు హాజరై మాట్లాడుతూ.. ఆర్మూర్ నియోజకవర్గంలో ఇండ్లు ఇళ్ల స్థలాల కోసం అనేక సంవత్సరాలుగా సిపిఎం పార్టీగా పోరాటం చేస్తుందని అన్నారు కార్మికుల సమస్యల గురించి ఉపాధి అవకాశాలు కల్పించాలని, కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని అనేక పోరాటాలు నిర్వహించామని తెలిపారు. రైతాంగ సమస్యలపై అనేక పోరాటాలు చేశామన్నారు. తెలంగణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు ఈ నెల 30న జరుగుతున్నాయని, మతోన్మాద పార్టీలను ఓడించాలని లౌకికవాదులను గెలిపించాలని అన్నారు ప్రజల సమస్యల్ని పట్టించుకుని పని చేసే వారిని గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేష్, పట్టణ కార్యదర్శి కుతాడి ఎల్లయ్య, డివిజన్ కమిటి సభ్యులు రవి, కులిపు శర్మ, నవీద్, బొర్ర నాగరాజు, ఓంకార్ సాయిలు, రసీదా బేగం, మసరత్ బేగం, సరస్వతి, అంబులెన్స్ రాజు, ఫిరోజ్ ఖాన్ రహీం ఖాన్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ(ఎం) కార్యదర్శి రమేష్‌బాబు

ఆర్మూర్ పట్టణం అభివృద్ధికి.. శిఖరం

• బీఆర్ఎస్ అభ్యర్థి ఆశన్నగారి జీవన్ రెడ్డి



మాట్లాడుతున్న జీవన్‌రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

ఆర్మూర్ పట్టణం నేడొక అభివృద్ధి శిఖరమని బీఆర్ఎస్ అభ్యర్థి, ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి అభివర్ణించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం సాయంత్రం పట్టణంలోని 11,12,30,31 వార్డుల్లో పెద్ద ఎత్తున 'ప్రజా ఆశీర్వాద యాత్ర' నిర్వహించిన జీవన్ రెడ్డి ఇంటింటికి వెళ్లి మళ్లీ బీఆర్ఎస్ ను గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం చేశారు. ఆయనకు ఈ వార్డుల్లో ప్రజలు బ్రహ్మ రథం పట్టారు. డప్పు, వాయిద్యాలు,మేళ తాళ్లాలతో ప్రజలు మంగళ హారతులు పట్టారు. మహిళలు బోనాలతో, యువకులు బైక్ ర్యాలీలతో ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభల్లో ఆయన మాట్లాడుతూ వార్డుల ప్రగతి నివేదికలను ప్రజల ముందు ఉంచి ఇన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇచ్చింది కేసీఆర్, తెచ్చింది నేను. అవునా?, కాదా? అని ప్రజలను అడిగారు. రోడ్లు లేని వార్డు లేదు, మంచినీళ్లు రాని ఇల్లులేదని అన్నారు. 11బైపాస్ రోడ్లు ఆర్మూర్ ప్రగతికి సోపానాలు.ప్రతీ కులానికి ఫంక్షన్ హాళ్ల నిర్మాణం చేయించానని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆర్మూర్ కిచ్చిన నజరానా వందపడకల దవాఖాన అని అన్నారు. ఈ దవాఖానాతో ప్రజలందరికీ వైద్యం చేరువైంది. సిద్ధులగుట్ట శివయ్య ఆశీస్సులతో మళ్లీ నేనే గెలుస్తా. ఆర్మూర్ టౌన్ అభివృద్ధికి మరింత శ్రమిస్తానని తెలిపారు. మీ కడుపులో తలపెట్టి అడుగుతున్న..నన్ను మళ్లీ దీవించండి అని జీవన్ రెడ్డి అర్థించారు. పది రోజులు ఓపిక పట్టండి. నేనే మళ్లీ గెలుస్తున్న. మళ్లీ మన ప్రభుత్వమే వస్తున్నది. అన్ని సమస్యలు పరిష్కరించుకుందాం అని అన్నారు. వార్డుల్లో ఇంకా ఏమైనా సమస్యలుంటే చెప్పండి. పది రోజుల్లో పరిష్కారిస్తానని, అవసరమైన నిధులు మంజూరు చేస్తానని చెప్పారు. కాంగ్రెస్ వస్తే మళ్లీ కరువు కాటకాలు, కర్ఫ్యూలు, అవినీతి, అరాచకం, రౌడీయిజంతో ప్రజల బతుకులు నాశనం కావడం ఖాయమని, బీజేపీ వస్తే ప్రజల మధ్య మతం చిచ్చుతో సమాజాన్ని సర్వనాశనం చేస్తారని అన్నారు. ఓటేసే ముందు ప్రజలు ఆలోచించాలని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పథకాలు బీఆర్ఎస్ వాళ్ళే పంచుకున్నారు..

• కాంగ్రెస్ పార్టీ బాల్కొండ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్



మాట్లాడుతున్న ముత్యాల సునీల్‌కుమార్

నవతెలంగాణ-బాల్కొండ

మండలంలోని వన్నెల్ (బి) గ్రామంలో బుధవారం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ ప్రచారం నిర్వహించి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి గెలిపించాలని కోరారు. అహంకారాన్ని ఓడించి ఆత్మగౌరవాన్ని గెలిపించండి అని బాల్కొండ నియోజకవర్గాన్ని బానిస సంకెళ్ళ నుండి విముక్తి చేస్తానాని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు బంధు పేరు చెప్పి రైతులకు రావాల్సిన అన్ని సౌకర్యాలు రాకుండా మోసం చేసిందని రైతు దగ్గర ధాన్యం కొనుగోలులోనూ రైతులను మోసం చేసిందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుభరోసా కింద పెట్టుబడి సాయం 15000 లకు పెంచుతామని తెలిపారు. అలాగే రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పారు. ఆడబిడ్డలకు 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, భూమి లేని ఉపాధి కూలీలకు సంవత్సరానికి 12000, ప్రభుత్వం వచ్చిన తొలి యాడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి చెల్లిస్తామని తెలిపారు. ఇళ్ళు లేని వారికి ఇళ్ళు కట్టుకోవడానికి 5లక్షల సాయం అందిస్తామని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ పథకాలు దొంగలు దొంగలు ఊర్లు పంచుకుంటు న్నట్టు వాళ్ళే పంచుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఈసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చి తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు



మాట్లాడుతున్న బాజిరెడ్డి గోవర్ధన్

• కండువాలు వేసిన బాజిరెడ్డి గోవర్ధన్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

డిచ్‌పల్లి మాజీ జడ్పీటీసీ ధరంపురి కుమారుడు శక్కరికొండ సాగర్, కోరట్ పల్లి తండా ఉపసర్పంచ్ పల్లపు భూమన్న (కాంగ్రెస్)తో పాటు వార్డు సభ్యులు, ఆయా పార్టీల నుండి నాయకులు, కార్యకర్తలు బుధవారం రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని, అందరూ కలిసికట్టుగా ఉండి గెలుపు లక్ష్యంగా పని చేయాలని, ప్రతి ఇంటికి గడపగడపకు వెళ్లి, ప్రస్తుతం అధికారంలోకి చేపట్టాల్సిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. అంతకుముందు శక్కరికొండ సాగర్ బాజిరెడ్డి గోవర్ధన్ ప్రచారం నిమిత్తం 50 వేల నగదును ప్రచారం నిమిత్తం అందజేశారు. బాజిరెడ్డి గెలుపుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ రూరల్ ఇన్చార్జి వీజీగౌడ్, మండల పార్టీ అధ్యక్షులు చింత శ్రీనివాస్ రెడ్డి, కమ్మసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కలగర శ్రీనివాసరావు, సర్పంచ్ పత్తి మమత అనంద్, బీఆర్ఎస్ నాయకులు తలారి సాయన్న, ఇర్ఫాన్ , బాబా, శక్కరికొండ కృష్ణ, ఎడవెల్లి సోంనాథ్, నవీన్రెడ్డి, లక్ష్మీనారాయణ, పద్మరావు, నల్లవెల్లి సాయిలు, ఆనంద్, నిమ్మగడ్డ రాజా తదితరులున్నారు.

ఇందల్‌వాయిలో..

ఇందల్ వాయి మండలంలోని ఇందల్ వాయి గ్రామంలో యువ చైతన్య యువత అధ్యక్షులు గంగిరెడ్డి రవి, మున్నూరు కాపు యూత్ అధ్యక్షులు అశోక్, స్పోర్ట్స్ అధ్యక్షులు కన్నయ్య గౌడ్ తో పాటు పలు తండాలకు, గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు దాదాపు 200 మంది యువత బాజిరెడ్డి గోవర్ధన్ సమక్షంలో గులాబి తీర్థం పుచ్చుకున్నారు. చేరిన వారందరి బిఅర్ఎస్ పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రూరల్ ఇంచార్జీ వి గంగాధర్ గౌడ్, ఐడిసిఎంఎస్ చైర్మన్ సాంబార్ మోహన్,ఎంపీపీ బాదవత్ రమేష్ నాయక్, బిఅర్ఎస్ మండల అధ్యక్షులు చిలువేరి దాస్,రూరల్ కన్వీనర్ పాశం కుమార్, సోసైటి చైర్మన్ చింతల పల్లి గోవర్ధన్ రెడ్డి, ఎంపిటిసి మారంపల్లి సుధాకర్,ఉప సర్పంచ్ రాజేందర్, నాగరాజ్, ప్రశాంత్, రాము, మహిపాల్, అశోక్, రఘుపతి రెడ్డి, రవి, నరేష్, భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ రంగుల ప్రపంచాన్ని చూసి మోసపోవద్దు

• కాంగ్రెస్, బీజేపీలు పాలిస్తున్న రాష్ట్రాల్లో మన స్కీములు లేవు
• కేసీఆర్ సీఎంగా ఉంటేనే నీళ్లు, కరెంటు, పింఛన్లు
• మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం



ప్రచారంలో మాట్లాడుతున్న ప్రశాంత్‌రెడ్డి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

కాంగ్రెస్ ఎన్నికల వేళ ప్రజలకు మ్యానిఫెస్టో రూపంలో చూపుతున్న రంగుల ప్రపంచాన్ని చూసి మోసపోవద్దని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ శాఖ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వేముల ప్రశాంత్‌రెడ్డి సూచించారు. బుధవారం ఆయన బాల్కొండ నియోజకవర్గంలోని వేల్పూర్ మండలం పడ్గల్ వడ్డెరకాలనీ, మోర్తాడ్ మండలంలోని సంతోష్ నగర్ కాలనీ, ఏర్గట్ల మండలంలోని తోర్తి, కమ్మర్‌పల్లి మండలంలోని రాజరాజేశ్వరి నగర్ గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ చెప్పిందే చేస్తాడు.. చేసేదే చెప్తాడన్నారు. కానీ కాంగ్రెస్ మేనిఫెస్టో చూస్తే అలవిమాలిన, తనకు సాధ్యం కాని హామీలతో ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. బీజేపీ కూడా మాయమాటలు చెబుతుందన్నారు. ఈ రెండు పార్టీలు పాలిస్తున్న రాష్ట్రాల్లో తెలంగాణ పథకాలు ఒక్కటంటే ఒక్కటి కూడా అమలు కావడం లేదని, మొన్ననే గెలిచిన కర్ణాటకలో పింఛన్ ఏడు వందల యాభై ఇస్తుం డగా, మహా రాష్ట్రలో బీజేపీ ప్రభు త్వం వెయ్యి రూపా యలు మాత్రమే ఫించన్ ఇస్తున్నదని అన్నారు. ఇక్కడ మేనిఫెస్టో రూపంలో మోసం చేసే ఈ పార్టీలు ముందు వారు పాలిస్తున్న రాష్ట్రాల్లో వీటిని అమలు చేసి ఆ తరువాత ఇక్కడికి వచ్చి వాటిని చెప్పుకుని ఓట్లు అడుక్కోవాలని మంత్రి సూచించారు. రుణమాఫీని ఆపిందని కాంగ్రెస్ వాళ్లేనన్నారు. మూడింట రెండొంతులు ఇప్పటికే మాఫీ చేసేశామని, మిగిలింది కూడా దానంతటదే అయిపోతుందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. మూడో తారీఖు తరువాత ఎవరు ఆపినా రుణమాఫీ ఆగదని, దానికి తనదీ జిమ్మేదారీ అన్నార కుల సంఘాలకు ఇచ్చిన ప్రొసీడింగు కాపీలు, కొత్త రోడ్ల జీవోలు, ఇవన్నీ ఎన్నికల కోసమేనని ఉత్త కాగితాలని కాంగ్రెస్ ఆరోపించడం వారి అజ్ఞానికి నిదర్శనమన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చిన ఆర్డర్ కాపీ ఉత్తదే ఎందుకవుతుందని అన్నారు. గృహలక్ష్మీ పథకం కింద ఇప్పటికే ఆరు వేల ఇళ్ల నిర్మాణానికి ఒక్కొక్కరికి మూడు లక్షల చొప్పున ప్రొసీడింగులను అందించామని, మరో పదివేల ఇండ్లకు సాంక్షన్ ఇవ్వాల్సిందిగా సీఎంను కోరితే, ఆయన అంగీకరించిన విషయాన్ని గుర్తు చేశారు. ఎవరైనా దరఖాస్తు చేసుకోని వారుంటే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇవి సీఎం ఎవరు కావాలో తేల్చే ఎన్నికలని ఆశామాషీ ఎన్నికలు కావన్న ఆయన... సీఎంగా కేసీఆర్ వస్తేనే తాగు, సాగునీరు, కరెంటు, పింఛన్లు, సంక్షేమ పథకాలు నిరందిగా అందుతాయన్నారు. కాంగ్రెస్ వి అన్నీ బొక్కబోర్లా పడి బోల్తా కొట్టించే హామీలని వారితో ఏదీ సాధ్యంకాదన్నారు.

విద్యార్థుల సేవానిరతి అభినందనీయం

• క్షత్రియ కళాశాల యాజమాన్యం



మాట్లాడుతున్న కళాశాల యాజమాన్యం

నవతెలంగాణ-ఆర్మూర్

విద్యార్థుల సేవా నిరతి అభినందనీయమని క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం అల్జాపూర్ శ్రీనివాస్ ,అల్జాపూర్ దేవేందర్ అన్నారు మండలంలోని చేపూర్ గ్రామ శివారు లో గల క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాలలో నేషనల్ ఫౌండేషన్ ఫర్ కమ్యూనల్ హార్మనీ క్యాంప్ ఎన్ లో భాగంగా బుధవారం ఎన్సిసి క్యాడెట్లు విరాళాలు సేకరించారని అన్నారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సూచనల మేరకు ఏదైనా విపత్తులో నష్టపోయిన చిన్న పిల్లలకు, తల్లిదండ్రులకు దూరమైన అనాథ పిల్లలకు ఎన్సిసి క్యాడెట్లు నిధిని సేకరించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్కే పాండే, వైస్ ప్రిన్సిపాల్ నరేందర్ ఎన్సిసి అధికారి లెఫ్టినెంట్ వెంకటేష్ తదితరులు విద్యార్థులను అభినందించారు.

మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు

- గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన మంత్రి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

సీఎం కేసీఆర్ జనరంజక పాలన, బాల్కొండ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి,సంక్షేమ పథకాలకు ఆకర్షితులై నియోజకవర్గం లోని వివిధ గ్రామాలకు చెందిన ముఖ్య నాయకులు,యువకులు ఇతర పార్టీ కార్యకర్తలు రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో బుధ వారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారిలో ముప్కాల్ మండలం నల్లూర్ గ్రామం నుండి కాంగ్రెస్, బిజెపికి చెందిన యువజన సభ్యులు, భీంగల్ మండలం బెజ్జోరా గ్రామానికి చెందిన బిజెపి నాయకులు మూడెడ్ల లింబాద్రి, మాజీ వార్డు సభ్యురాలు వాసవి, భీంగల్ మండలం ముచ్కూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ముత్యాల గంగాధర్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు.వేల్పూర్ మండలం కుకునూర్ గ్రామానికి చెందిన లొలి ఫ్రెండ్స్ యూత్, పవర్ యూత్ సభ్యులు మంత్రి సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు.వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి మంత్రి సాదరంగా ఆహ్వానించారు.

మంత్రి వేములకు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానాలు

బాల్కొండ నియోజకవర్గ నలుమూలల అన్ని గ్రామాల నుండి మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డికి ప్రజల్లో విశేష ఆదరణ లభిస్తోంది. పలు కుల సంఘాలు, యువజన సంఘాలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఎన్నికల్లో సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానాలు చేస్తున్నారు. అందులో భాగంగా వేల్పూర్ మండల కేంద్రానికి చెందిన కేసీఆర్ కాలనీ ప్రజలందరు, వెంకటాపూర్ గ్రామానికి చెందిన జక్కుల, ధన రెక్కల యాదవ సంఘం సభ్యులు ఏకగ్రీవ తీర్మానము చేశారు. అభివృద్ధి ప్రదాత వేముల ప్రశాంత్ రెడ్డికే మా ఓటు అంటూ ముక్త కంఠంతో నినదించారు. అందుకు సంబంధించిన తీర్మాన పత్రాలు మంత్రికి అందజేశారు. తనకు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేయడం పట్ల మంత్రి వేముల హర్షం వెలిబుచ్చారు.వారి అభిమానానికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఏకగ్రీవ తీర్మాన పత్రం అందజేసిన పలువురు

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి కింగ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఆమేర్ అనే వ్యక్తికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడని తెలిసి సహాయం అందజేశారు. కార్యక్రమంలో సభ్యులు సాజిద్, పర్వాజ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

కారుగుర్తుకు ఓటువేసి బిగాల గణేష్‌ను గెలిపించాలి



ప్రచారం చేస్తున్న బిగాల మహేష్

నవతెలంగాణ-కంఠేశ్వర్

బీఆర్ఎస్ పార్టీ ఎన్ఆర్ఐ గ్లోబల్ కో-ఆర్డినే టర్ మహేష్ బిగాల ఎల్లమ్మగుట్టలో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని బుధవారం నిర్వహించారు. కారు గుర్తుకి ఓటువేసి గణేష్ బిగాలని గెలిపించి అభివృద్ధి సంక్షేమాన్ని కొనసాగించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్, కార్పొరేటర్ పంచరెడ్డి సరస్వతి సూరి, బీఆర్ఎస్ నాయకులు నాయిని సుజన్, నాయిని అరుణ, యెండల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

రూరల్ డెవలప్మెంట్ సిద్ధాంత గ్రంథం ఆవిష్కరణ



గ్రంథంను ఆవిష్కరిస్తున్న అధికారులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఆల్ ఇండియా రేడియో నిజామాబాద్ లో క్యాజువల్ అనౌన్సర్ గా పనిచేస్తున్న సింగారం శ్రీనివాస్ రచించిన 'రూరల్ డెవలప్‌మెంట్ సిద్ధాంతగ్రంధాన్ని ఆకాశవాణి నిజామాబాద్ కేంద్రంలో బుధవారం తెలంగాణ యూనివర్సిటీ డీన్, ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ గంట చంద్రశేఖర్ ఆవిష్కరించారు.ఈకార్యక్రమానికిముఖ్య అతిథిగా ప్రొఫెసర్ గంట చంద్రశేఖర్ సిద్ధాంత గ్రంధాన్ని రచించిన సింగారం శ్రీనివాస్ అభినందించారు. అనంతరం గ్రంథ రచయిత సింగారం శ్రీనివాస్ మాట్లాడుతూ తన చిన్ననాటి రేడియోజ్ఞాపకాలనుగుర్తుచేసుకున్నారు. ఇంకా ఇప్పటికి రూరల్ డెవలప్మెంట్‌లో రేడియోముఖ్య పాత్ర పోషిస్తుందనిఅన్నారు. మారుతున్న కాలానికి పరిస్థితులకు అనుగుణంగా ఆకాశవాణి కార్యక్రమాలు రావడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో నిజామాబాద్ కేంద్రం ప్రోగ్రామ్స్ ఎగ్జిక్యూటివ్ సూర్యప్రకాష్, డ్యూటీ ఆఫీసర్ మోహన్ దాస్, ఇంజనీరింగ్ సిబ్బంది, సాధారణ వాక్యాతలు పాల్గొన్నారు.

అహంకారాన్ని ఓడించి ఆత్మగౌరవాన్ని గెలిపించండి

- బాల్కొండ నియోజకవర్గాన్ని బానిస సంకెళ్ళ నుంచి విముక్తి చేస్తా
- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్

నవతెలంగాణ-ముప్కాల్

అహంకారాన్ని ఓడించి ఆత్మగౌరవాన్ని గెలిపించండి అని, బాల్కొండ నియోజకవర్గాన్ని బానిస సంకెళ్ల నుండి విముక్తి చేస్తానని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంతో పాటు కొత్తపల్లి గ్రామంలో బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ..

బీఆర్ఎస్ ప్రభుత్వం 'రైతు బంధు' పేరు చెప్పి రైతులకు రావాల్సిన అన్ని సౌకర్యాలు రాకుండా మోసం చేసిందని అన్నారు. ధాన్యం కొనుగోలులోను రైతులను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు భరోసా కింద పెట్టుబడి సాయం రూ.15వేలకు పెంచుతామని హామీఇచ్చారు. రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. ప్రతి ఇంటికి రూ.500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, భూమి లేని ఉపాధి కూలీలకు సంవత్సరానికి రూ.12వేలు, ప్రభుత్వం వచ్చిన తొలి యాడాదిలోనే రూ.2 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి చెల్లిస్తామని అన్నారు. ఇల్లు లేని పేదలకు ఇల్లు కట్టుకోవడానికి రూ.5 లక్షల సాయం అందిస్తామని తెలిపారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చి తనను గెలిపించాలని ఓటర్లను కోరారు. బీఆర్ఎస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలను తెరపైకి తెచ్చిన సీఎం కేసీఆర్ వాటిని అమలు చేయడం లేదని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, మూడెకరాల భూమి, కేజీ టూ పీజీ విద్య రైతు రుణమాఫీ చేయకుండా రైతులను మభ్యపెడుతున్నారని మండిపడ్డారు. స్థానిక మంత్రి గంజాయి స్మగ్లింగ్ ను ప్రోత్సహిస్తూ యువతను చెడు మార్గంలో నడిచేలా మంత్రి చేస్తున్న అరాచకాలను ప్రజలకు పూర్తి స్థాయిలో వివరించారు. బాల్కొండ నియోజకవర్గంలోని ప్రజలను బానిస సంకెళ్ళ నుండి విముక్తి చేస్తానని తెలిపారు. చేతు గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యం రెడ్డి, జక్కు రాజేశ్వర్, ముస్కు ముత్తెన్న, పోల ప్రవీణ్, ఏలేటి రాములు, లోక నరేష్, లోక సుభాష్, ప్రశాంత్ రెడ్డి, అబ్రార్, గోపి రాము, మల్లారెడ్డి, మయూర్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో మాట్లాడుతున్న ముత్యాల సునీల్ కుమార్

పలు గ్రామాల్లో బాజిరెడ్డి ప్రచారం

నవతెలంగాణ-నిజామాబాద్‌రూరల్

మండలంలోని గుండారం గ్రామంలో నిజామాబాద్ రూరల్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ బుధవారం వీజి గౌడ్‌తో కలిసి ప్రచారం చేశారు. కార్యక్రమంలో జడ్పిటిసి సుమలత గోపాల్ రెడ్డి, ఎంపీపీ అనూష ప్రేమ నాయక్, మండల అధ్యక్షుడు మీసాల మధుకర్ రావు, ఎమ్ టి టిసి అంకం గంగాధర్, సర్పంచ్ లక్ష్మణరావు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు గోపాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. మల్కాపూర్, పాల్ల, కొండూర్, తిర్మన్‌పల్లి, శాంతినగర్, శ్రీనగర్, కలూర్‌లో ప్రచారం చేశారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గంగాధర్‌గౌడ్ పాల్గొన్నారు. గ్రామాల్లో మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు.

బీఆర్ఎస్‌లో చేరిన కంజర గ్రామ యువకులు

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని కంజర్ గ్రామానికి చెందిన బీజేపీ యూత్ అధ్యక్షుడితో సహా 40 మంది యూత్ సభ్యులు నూడా ఛైర్మన్ ఈగ సంజీవ రెడ్డి, ధర్పల్లి జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

చేరికల సందర్భంగా యూత్ అధ్యక్షులు కిరణ్ గౌడ్ మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వ పథకాలు, అభివృద్ధిని చూసి పార్టీలోకి చేరుతున్నట్లు తెలిపారు. యువకుల కోసం స్పోర్ట్స్ ప్రాంగణాలు ఏర్పాటు చేసి, స్పోర్ట్స్ కిట్లను కూడా అందజేశారని, రూరల్ ఎంఎల్ఏ బాజిరెడ్డి గోవర్ధన్ భారీ మెజారిటీ తో గెలిపించుకుంటామని అన్నారు. నుడా ఛైర్మన్ ఈగ సంజీవరెడ్డి మాట్లాడుతూ.. యువత కేసీఆర్, బాజిరెడ్డి అభివృద్ధి పనులను చూసి బీఆర్ఎస్ పార్టీలోకి రావడం సంతోష కరమని తెలిపారు.

యువత కేసీఆర్ మ్యానిఫెస్టోను ప్రజలలోకి తీసుకెళ్లి కారుగుర్తుకు ఓటు వేసి బాజిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ధర్పల్లి జడ్పీటీసీ మాట్లాడుతూ.. కష్టపడి బాజిరెడ్డిని గెలిపించు కోవాలని, కేసీఆర్ ప్రభుత్వం చేసిన పనులను ప్రజల్లోకి తీసికెళ్లి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ ఎస్ యువ నాయకుడు సయ్యద్ నాభి, పార్టీ లో చేరిన యూత్ సభ్యులు నంద కిషోర్, క్రాంతి, వంశీ ముదిరాజ్, షేక్ వహీద్, మహేష్, అజ్జు, గోపి, రన్వీర్, వంశీ, ప్రేమ్, శ్రీ రామ్, శ్రీకర్, ఆశిష్, అరుణ్ మురళి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, అరాచకానికి మధ్య జరుగుతున్న ఎన్నిక

- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఇది బీఆర్ఎస్ అభివృద్ధికి, కాంగ్రెస్ అరాచకానికి మధ్య జరుగుతున్న ఎన్నికలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గారు అన్నారు. "పోలీసుల పేర్లను రెడ్ డైరీలో రాసు కుంటామని రేవంత్ రెడ్డి అంటున్నారు. రేవంత్ రెడ్డి మీ బెదిరింపులకు భయపడేవాళ్ళు ఎవరూ లేరు ఇక్కడ." అని హెచ్చరించారు. అధికారులు నిష్పక్షపాతంగా పనిచేస్తున్నారని, ఎన్నికల కమి షన్ పరిధిలో అధికారులు పనిచేస్తున్నారన్న విషయాన్ని మరిచిపోయి ఏదో చెద్దామని అను కుంటే కాంగ్రెస్ పార్టీ పేరును మాత్రం తెలం గాణ ప్రజలు రెడ్ డైరీలో ఇప్పటికే రాసుకున్నా రని స్పష్టం చేశారు. దాడులకు తెగబడితే కాంగ్రె స్ పార్టీకి మనుగడ ఉండదని నిప్పులు చెరిగా రు. బోధన్‌లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి షకీల్, కార్యకర్తలపై కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన దాడిని కవిత తీవ్రంగా ఖండించారు. బుధవారం నిజామాబాద్‌లోని తన క్యాంపు కార్యాలయంలో కవిత మీడియాతో మాట్లాడారు. 80 సీట్ల కం టే ఒక్కటి తక్కువగా వచ్చినా ఏదంటే అది చేస్తా నని రేవంత్ రెడ్డి అంటున్నారని, ఇలాంటి సవా ళ్లను 10 సార్లు చేశారని, కొడంగల్ లో ఓడిపో తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని గత ఎన్నికల్లో అన్నారని వివరించారు. కర్నాటకలో అధికారంలోకి వచ్చి మూడు నెలలు కాకముందే కుమ్ములాటలు మొదలయ్యాయని, ఇప్పటికే సిద్ధరామయ్య, డీకే శివ కుమార్ పోటీ పడుతుంటే కొత్తగా సతీష్ అనే కాంగ్రెస్ ఎమ్మెల్యే తానే సీఎం అవుతానని అంటున్నారని చెప్పారు. రాజస్థాన్‌లో అశోక్ గెహ్లాట్, సచిన్ పైలట్ ఎప్పుడూ కొట్లాడుకుం టూనే ఉంటారని, మధ్య ప్రదేశ్ లో ప్రజలు అధి కారం ఇస్తే కమల్ నాథ్, జ్యోతిరాదిత్య సింధి యా కొట్లాడుకొని ఏడాదిలోనే ప్రభుత్వాన్ని కూల్చేశారని వివరించారు. నిజామాబాద్ జిల్లా లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజాదరణ పెరుగుతోంద ని తమ పార్టీ అభ్యర్థు లు, కార్యకర్తలపై భౌతిక దాడికి దిగడం చాలా హేయమైన అంశమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో 10 దఫాల్లో 113 రోజుల పాటు కర్ఫ్యూ పెట్టారని గుర్తు చేశారు. బోధన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుదర్శన్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ప్రజలకు ఏమి చేస్తారో చెప్పాలని ప్రశ్నించారు. 2.31 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను ఇచ్చామని, ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ 24 వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చిందని, అందులో తెలంగాణ ప్రాంతానికి కేవలం 10 వేల ఉద్యోగాలు వచ్చాయని, అధికారంలోకి రాగానే 2.5 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని బళ్లారిలో ప్రపంచ జీన్స్ కేపిటల్ చేస్తానని రాహుల్ గాంధీ అన్నారని, కానీ అక్కడ కరెంటు లేక ఫ్యాక్టరీలు మూతబడుతున్న పరిస్థితి ఉందని అన్నారు. ఇటువంటి వాళ్లు వచ్చి తమకు పాఠాలు చెబుతున్నారని ధ్వజమెత్తారు. యువతను పకోడీలు వేసుకోవాలని బీజేపీ పార్టీ అంటున్నదని, కాంగ్రెస్ పార్టీ యువతను అరాచకంవైపు తీసుకెళ్తున్నదని విమర్శించారు. . బాజిరెడ్డి ఆర్టీసీ ఛైర్మన్‌గా ఉన్న సమయంలోనే ఆ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేశామని, ఉల్టా ఆర్టీసీ ఉద్యోగులకు అన్యాయం చేసినట్లు రేవంత్ రెడ్డి మాట్లాడడం తగదని స్పష్టం చేశారు. ఎస్సారెస్పీని చూపించి ఓట్లు అడుగుతాం బీఆర్ఎస్ ఎం చూపించి ఓట్లు అడుగుతుందని రేవంత్ రెడ్డి అన్నారని చెప్పారు. గత కంటే మూడు రెట్ల ఆయకట్టు పెరిగిందని స్పష్టం చేశారు. ఎస్సారెస్పీ చివరి ఆయకట్టు వరకు నీళ్లు ఇస్తున్నదని సీఎం కేసీఆర్ అని, కాబట్టి ఎస్సారెస్పీ గురించి మాట్లాడే అధికారం, హక్కుకాంగ్రెస్ పార్టీకి లేదని తేల్చిచెప్పారు. కాంగ్రెస్ పార్టీకి నిజామాబాద్ జిల్లాలో ఓటు అడిగే హక్కు లేదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీ సీతారాం నాయక్ , మేయర్ దండు నీతు కిరణ్, సీనియర్ పార్టీ నాయకులు అలీమ్ , రాజా రామ్ యాదవ్ , మధు , ఖుద్దూస్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలులో మేమే నెంబర్ వన్

- జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్
- ఎమ్మెల్యే షిండేకు మద్దతుగా ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-జుక్కల్

సంక్షేమ పథకాల అమలలులో దేశంలో మేమే నెంబర్ వన్ అని జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ అన్నారు. బుధవారం జుక్కల్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెలే హన్మంత్ షిండేకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలోని వ్యాపార సముదాయలలో తిరిగి కారుగుర్తుకు ఓటు వేసి హన్మంత్ షిండేను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వందలాదిగా కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి ఎంపీ ఆధ్వర్యంలో చేరారు. అనంతరం ఆయన మాటాడు టతూ.. ప్రజలు అలోచించి హన్మంత్‌షిండేకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. కార్యక్రమంలో విండో చైర్మెన్ శివానంద్, మాజీ మార్కెట్ చైర్మన్ సాయాగౌడ్, మాజీవిండో చైర్మన్ పడంపల్లి రాజుపటేల్, సీనియర్ నాయకులు నీలుపటేల్, మాజీ సర్పంచ్ బొల్లి గంగాధర్, పార్టీమండల అధ్యక్షుడు మాదారావ్ దేశాయి, యువ నాయకుడు అక్షయ్ పాటీల్, రామ్‌పటేల్, శివాజీ పటేల్, రాజు, సర్పంచులు రవిపటేల్, రాములు, కపిల్ పాటీల్, గొల్లహన్మండ్లు, జాగృతి కన్వీనర్ అనితాసింగ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ప్రచారంలో మాట్లాడుతున్న ఎంపీ బీబీ పాటిల్

పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల పరిశీలన


పోలింగ్ కేంద్రాల మౌలిక సదుపాయాలను పరిశీలిస్తున్న ఎలక్షన్ అబ్జర్వర్

నవతెలంగాణ-రాజంపేట్

మండలంలోని సిద్దాపూర్, అన్నారం, ఎల్లారెడ్డిపల్లి, కొండాపూర్ ఆర్గొండ, బసవన్నపల్లి గ్రామాల్లో బుధవారం ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గం ఎలక్షన్ అబ్జర్వర్ జగదీశా ఐఏఎస్ పోలింగ్ కేంద్రాల్లో బుధవారం మౌలిక సదుపాయాలను పరిశీలించారు. బూత్ స్థాయి అధికారులతో ఓటర్ స్లిప్స్ డిస్ట్రిబ్యూషన్ పంపిణీపై రివ్యూ చేసి, సంబంధిత రిజిస్టర్‌లను తనిఖీ చేశారు. పలు సూచనలు చేసి, కొండాపూర్ గ్రామంలో 12శాతం ఓటింగ్ తీరును పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ అనిల్ కుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో భారీ చేరికలు


బీఆర్ఎస్ పార్టీలో చేరిన పలువురు

నవతెలంగాణ-కామారెడ్డి

ఉమ్మడి మండలాల ఎన్నికల ఇన్చార్జి తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డి సమక్షంలో బీబీపేట కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు ఎక్కలగారి వెంకట్ గౌడ్ బుధవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్న తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డికి వివిధ గ్రామాల ప్రజలు మాకు అన్నిట్లో తోడు ఉండే మీరు చెప్పిన వారికి ఓట్లు వేస్తామన్నారు. వెంకట గౌడ్‌తో పాటు మాజీ టౌన్ యూత్ ప్రెసిడెంట్ స్వామి గౌడ్, 20 మంది కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా సుభాష్‌రెడ్డి పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీబీపేట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకట గౌడ్, ఐడిసిఎంఎస్ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, జనగామ బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సిద్ధరాంరెడ్డి, సీనియర్ నాయకులు వెంకట రామిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలింగ్ సిబ్బందికి సౌకర్యాలు కల్పించాలి

- టీపిటీఎఫ్

నవతెలంగాణ-కామారెడ్డి

ఈనెల 29, 30 తేదీలలో జరిగే ఎన్నికల విధులలో పాల్గొనే పోలింగ్ సిబ్బందికి తగిన సౌకర్యాలు కల్పించాలని టిపిటిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సయ్యద్ అహ్మద్ మన్సూర్ ఏవో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ.. ప్రస్తుతం ఎన్నికల్లో పాల్గొన్న సిబ్బందికి 6నెలల్లోపు రిటైర్మెంట్ అయ్యే వారికి, అనారోగ్యంతో సతమతమవుతున్న వారికి, వికలాంగ ఉద్యోగులకు, గర్భిణులకు ఎన్నికల విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో సరిపడా కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల సామగ్రిని తీసుకురావడానికి ఆఫీస్ సబార్డినేట్స్‌ను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎన్నికల విధులు ముగించుకొని వచ్చిన ఉద్యోగులకు ఇంటికి చేరుకోవడానికి తగిన బస్సు సౌకర్యం కల్పించాలని, ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉద్యోగులకు తరువాత రోజు స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో టిపిటిఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వై.సత్యనారాయణ, సి.హెచ్.అనిల్ కుమార్ వివిధ మండలాల బాధ్యులు ఆంజనేయులు, మచ్చేందర్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.


వినతిపత్రాన్ని అందజేస్తున్న టీపిటీఎఫ్ నాయకులు

బీఆర్ఎస్‌లో జోరందుకున్న చేరికలు


బీఆర్ఎస్ పార్టీలో చేరిన పలువురు

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండల కేంద్రానికి చెందిన ముదిరాజ్ మండల అధ్యక్షుడు గొర్రె రాములు అలాగే కాంగ్రెస్ పార్టీ వార్డు మెంబర్ సురేకాంత్ పటేల్, హమాలీ సంఘానికి చెందిన 30మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఎంపీపీ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీలోకి చేరడం చాలా సంతోషకరమైన విషయం అని మీకు పార్టీ తరపున ఎల్లా వేళలా తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు తిరుమలారెడ్డి, సొసైటీ చైర్మన్ హనుమంత్‌రెడ్డి, కోఆప్షన్ మెంబర్ జాఫర్, ఉపసర్పంచ్ విఠల్, పండర్ పటేల్, ప్రేమ్‌సింగ్, వీరేశం, కృష్ణమూర్తి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పత్తి కొనుగోళ్లు ప్రారంభం



పత్తి కొనుగోళ్ల కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారి రమ్య

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ఆధ్వర్యంలో పత్తి పంట మద్దతు ధర కొనుగోలు కేంద్రాన్ని మండల కేంద్రంలోని గురు రాఘవేంద్ర ప్రైవేట్ పత్తి మిల్లులో బుధవారం మార్కెటింగ్ శాఖ అధికారులు పత్తి వ్యాపారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి రమ్య మాట్లాడుతూ పత్తి రైతులు మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పత్తి పంట క్వింటాలుకు మద్దతు ధర రూ.7020 ప్రకటించిందని సూచించారు. పత్తిపంట రైతులు దళారులకు విక్రయించకుండా మద్దతు ధర కేంద్రానికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో సీసీఐ అధికారి ఓబుల్ రెడ్డి, మార్కెట్ కమిటీ కార్యదర్శి విట్టల్, సూపర్‌వైజర్ సత్యం, గురు రాఘవేంద్ర పత్తి మిల్లు యజమాని శశికాంత్ సెట్, పత్తి వ్యాపారులు, రైతులు మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.

బాగేపల్లిలో బీఆర్ఎస్ విస్తృత ప్రచారం


ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని బాగేపల్లి గ్రామంలో సర్పంచ్ పాముల సాయిలు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సాయిబాబా గౌడ్‌ల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ గడపగడపకు ప్రచారానికి శ్రీకారం చుట్టారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మహమ్మద్ షకీల్ ఆమీర్‌ను అత్యధిక మెజారీతో గెలుపొందించాలని కోరారు. గత 10సంవత్సరాల కాలంలో తెలంగాణ ప్రజలకు ఏనలేని కృషి చేశారని, బడుగు బలహీన వర్గానికి దళిత బంధు, రైతు బీమా, పథకంతో పాటు దళిత బంధు తదితర సంక్షేమ ఫలాలను అందించిన ఘనత బీఆర్ఎస్ పార్టీకే దక్కిందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పాముల సాయిలు ఉప సర్పంచ్ సుదర్శన్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సాయిబాబా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, గోసంగి, సంఘాలతో సమావేశం

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని సాటాపూర్ గ్రామంలో ఎస్సీ, గోసంగి సంఘం సభ్యులతో కాంగ్రెస్ సీనియర్ నాయకులు లచ్చేవార్ నితీన్ ఆరు గ్యారెం పథకాలపై బుధవారం సమావేశం నిర్వహించారు. రాబోవు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పి.సుదర్శన్ రెడ్డిని గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ గత 10 సంవత్సరాలుగా, ప్రభుత్వ సంక్షేమ ఫలాలను వారి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఇచ్చారే తప్ప నిరుపేదలకు ఆ పథకాలు అందలేదని ఆయన విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే, ఆరు గ్యారెంటీ పథకాలతో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట ఎస్సీ, గోసంగి, సంఘం నాయకులతోపాటు, మహిళలు పాల్గొన్నారు.


ఎస్సీ, గోసంగి సమావేశంలో మాట్లాడుతున్న నితీన్

పలు గ్రామాల్లో ఇంటింటా ప్రచారం


ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని శెట్పల్లి పర్మళ్ల తండాలో బుధవారం బీఆర్ఎస్ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల మేనిఫెస్టో కరపత్రాలను ఓటర్లకు పంపిణీ చేసి తమ అమూల్యమైన ఓటును ఎల్లారెడ్డి శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జాజాల సురేందర్‌కు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు మండల ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు గ్రామ కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మ నీ చేతిముద్ద.. నాకు విజయమే...

నవతెలంగాణ-బోధన్



'పెద్దమ్మ నీ చేతి అన్నం ముద్ద నాకు ఏనుగంతా బలం. నీ చేతితో అన్నం ముద్ద పెట్టిన నాకు అదే చేతితో ఏనుగు గుర్తుకు ఓటేసి గెలిపించాలి' అని బీఎస్పీ అభ్యర్థి అమర్‌నాథ్ బాబు కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ఓటర్ల వద్ద వినూత్నంగా ప్రచారం చేస్తూ ఆకట్టుకుంటున్నారు.

జుక్కల్‌లో హోం ఓటింగ్

నవతెలంగాణ-మద్నూర్

కామారెడ్డి జిల్లాలోని జుక్కల్ ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గంలో ఎన్నికల అధికారులు హోం ఓటింగ్ కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. అధికారులు టీములుగా ఏర్పడి మండలాల్లో 80 సంవత్సరాల పైబడిన వృద్ధులకు, నడవలేని వికలాంగులకు హోం ఓటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందుకోసం అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి మను చౌదరి ఐఏఎస్, ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఎండి ముజీబ్ తెలిపారు.

బీఆర్ఎస్‌లో చేరిన మద్దికుంట యువత

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని మద్దికుంటకు చెందిన యువకులు బుధవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గంప శశాంక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. గ్రామానికి చెందిన రజనీకాంత్, అనిల్‌రెడ్డి, నితీష్, నవీన్ తదితరులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో సర్పంచ్ బొమ్మిడి రాంరెడ్డి, సంతోష్, శ్రీకాంత్, శివ తదితరులున్నారు.

బీఆర్ఎస్‌లోకి భారీ చేరికలు



బీఆర్ఎస్ పార్టీలో చేరిన పలువురు

నవతెలంగాణ-కామారెడ్డి

ఉమ్మడి మండలాల ఎన్నికల ఇన్చార్జి తిమ్మయ్యగారి సుభాష్‌రెడ్డి సమక్షంలో బీబీపేట మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎక్కలగారి వెంకట్ గౌడ్ బుధవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మండలంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్న తిమ్మయ్యగారి సుభాష్‌రెడ్డికి వివిధ గ్రామాల ప్రజలు తమకు అన్నిట్లో తోడుండే మీరు చెప్పిన వారికి ఓట్లు వేస్తామన్నారు. వెంకట్‌గౌడ్‌తో పాటు మాజీ టౌన్ యూత్ ప్రెసిడెంట్ స్వామి గౌడ్, 20 మంది కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా సుభాష్‌రెడ్డి పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీబీపేట్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌గౌడ్, ఐడిసిఎంఎస్ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, జనగామ బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సిద్ధరాంరెడ్డి, సీనియర్ నాయకులు వెంకటరామిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


వలస ఓటర్లకు గాలం

- బంధువుల ద్వారా సంప్రదింపులు
- ప్రయాణ ఖర్చులతో పాటు ఇతర ఆఫర్లు

నవతెలంగాణ-నసురుల్లాబాద్

అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైనా గెలిచి తీరాలని ఆయా పార్టీల అభ్యర్థులు కసరత్తు చేస్తున్నారు. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు పడరానిపాట్లు పడతున్నారు. ప్రత్యర్థుల వ్యూహాలకు ప్రతివ్యూహాలు రచిస్తూ ముందుకు సాగుతున్నారు. తమదైన వ్యూహంతో ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ఇంటింటికీ తిరిగి ఓట్లను అభ్యర్థిస్తున్నారు. ఎన్నికల్లో గెలిపిస్తే ఎలాంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడతామో వివరిస్తున్నారు. తమ పార్టీ రూపొందించి మేనిఫెస్టోను వివరిస్తూనే తమ సొంత ఎజెండా ఏమిటో చెబుతున్నారు. మరో వైపు బాన్సువాడ నియోజకవర్గం నుంచి వివిధ ప్రాంతాలకు ఉపాధి, ఉన్నత చదువులు, ఇతర అవసరాల కోసం వెళ్లిన వారిని సైతం ప్రసన్నం చేసుకుంటున్నారు.

ఒక్క ఓటు కూడా చేజారకుండా అభ్యర్థులు పడుతున్న పాట్లు ఆసక్తికరంగా మారాయి. ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారికి నేరుగా ఫోన్లు చేసి పోలింగ్ తేదీకల్లా రావాలని కోరుతున్నారు. ఓటరు జాబితాను ముందేసుకొని వలస వెళ్లిన వారెవరెవరో గుర్తించి వారికి కాల్ చేస్తున్నారు. సొంత ఊరికి వచ్చి తనకు ఓటు వేయాలని, ఇందుకు రానూ పోనూ ప్రయాణ ఖర్చులు ఇస్తామని గాలం వేస్తున్నారు. అంతేకాదు.. మరికొందరైతే ప్రయాణ ఖర్చులతోపాటు ఇతర ఆఫర్లు సైతం ఇస్తున్నారని తెలుస్తోంది. బాన్సువాడ నియోజకవర్గంలో 9 మండలాలు ఇందులో 2,93,633 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో సుమారు 6వేల నుంచి10 వేల మంది వివిధ పనులు, వ్యాపారాలు, ఉద్యోగాల రీత్యా హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, ఆంధ్ర, మహారాష్ట్ర, ప్రాంతాల్లో ఉంటున్నారు. వారంతా తమ స్వగ్రామాల్లోని చిరునామాలను పెట్టి ఓటు హక్కు పొంది ఉన్నారు. దీంతో వారిని ఎలాగైనా రప్పించి ఓటు తమకే వేయించుకునేందుకు వివిధ పార్టీల అభ్యర్థులు, వారి అనుచరులు రంగంలోకి దిగారు. వలస వెళ్లిన వారి వివరాలు సేకరించి నిత్యం ఫోన్లు చేస్తున్నారు. ఆయా ప్రాంతాల్లో అభ్యర్థుల అనుచరులు, కిందిస్థాయి నేతలు కాల్ చేస్తూ టచ్‌లో ఉంటున్నారు. పోలింగ్ నాటికి సొంతూరికి రావాలని, తమకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



బంధువులతో సంప్రదింపులు..

వలస ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అవకాశం ఉన్న మేర అభ్యర్థులు, వారి అనుచరులు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ఇతర ప్రాంతాల వారిని రప్పించడంతో పాటు తమకే పక్కాగా ఓటు వేసేలా వ్యూహ రచన చేస్తున్నారు. వివిధ ప్రాంతాల్లో ఉంటున్న వారి వివరాలు సేకరించి ఇక్కడే నివాసం ఉంటున్న వారి బంధువులు, స్నేహితులతో సంప్రదింపులు జరుపుతున్నారు. వివిధ ప్రాంతాల్లో నివసించేందుకు వెళ్లిన వారు ఏదైనా పండగలు, ఫంక్షన్లు ఉంటే తప్ప అంతగా సొంతూళ్లకు వెళ్లే పరిస్థితులు ఉండవు. ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత కాగా వలస వెళ్లిన వారిని అభ్యర్థులు ఈసాకుతో రప్పించుకుంటున్నారు.

అభివృద్ధిని చూసి ఓటు వేయండి

- మాయమాటలు నమ్మి మోసపోవద్దు
- కాంగ్రెస్‌కు ప్రజలే బుద్ధి చెప్తారు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి


అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. బుధవారం మండలంలోని లక్ష్మాపూర్, అడివి లింగాల, హాజీపుర్, కొకొండ, మీసాన్‌పల్లి, భిక్కనూర్ పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో పెద్ద ఎత్తున మహిళలు బోనాలతో స్వాగతం పలికారు. ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే జాజాల సురేందర్ మాట్లాడుతూ అభివృద్ధి చూసి ఓటు వేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వచ్చేది లేదు ఆరు గ్యారంటీలు ఇచ్చేది లేదు అని అన్నారు. నాన్ లోకల్ నాయకులు వచ్చి ఏవో హామీలు ఇస్తామని ప్రలోభాలకు గురిచేస్తున్నారని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఓటు ఒక ఆయుధం అని 5 సంవత్సరాల అభివృద్ధి ఆలోచించి ఓటు వేయాలని అన్నారు. గడిచిన 5 సంవత్సరాల కాలంలో ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో 100 పడకల ఆసుపత్రి, బస్‌స్టాండ్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, పెద్దచెరువు బ్రిడ్జిలు సెంట్రల్ లైటింగ్ వంటి ఎన్నో అభివృద్ధి పనులను చేశామని, మరోసారి అవకాశం కల్పిస్తే మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. తెలంగాణ రాకముందు మన గ్రామాల పరిస్థితి ఎలా ఉంది ఇప్పుడు ఎలా ఉందో ఆలోచించాలని అన్నారు. 24 గంటల కరెంటు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రన్ని ఎంతో అభివృద్ధి చేశారని, మరోసారి తెలంగాణలో వచ్చేది కూడా బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. ప్రచార కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జలంధర్ రెడ్డి, జడ్పీటీసీ ఉష గౌడ్, మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, సొసైటీ చైర్మన్ ఎగుల నర్సింహులు ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న జాజాల సురేందర్

తండాల్లో సారాయి జోరు

నవతెలంగాణ-రామారెడ్డి



మండలంలోని ఆయా తండాల్లో ఎన్నికల వేళ అధికారుల తనిఖీలు లేకపోవడంతో నిర్భయంగా సారాను కాచి విక్రయిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. సారాయిని రుచి చూడడానికి పెద్ద నాయకులు కూడా ఇష్టపడుతున్నారని, వారికోసం ప్రత్యేకంగా తయారు చేసి గుట్టు చప్పుడు కాకుండా తరలిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంబంధిత అధికారులకు సమాచా రం ఇచ్చినా స్పందించడం లేదని కొందరు తండావాసులు ఆరోపిస్తున్నారు. ఎక్సైజ్ అధికారులు స్పందించి నాటు సారా తయారుచేసి విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

పోలింగ్ కేంద్రాల వద్ద

గట్టి బందోబస్తు నిర్వహించాలి

- సీపీ కల్మేశ్వర్
- బోధన్ పట్టణంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు పరిశీలన

నవతెలంగాణ-బోధన్

బోధన్ నియోజకవర్గంలో ఎన్నికల సందర్భంగా పోలింగ్ రో జు ఎలాంటి ఆవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించాలని జిల్లా పోలిస్ కమిషనర్ కల్మేశ్వర్ పోలీసు లకు సూచించారు. బుధవారం బోధన్ పట్టణంలోని ఆచన్ పల్లితో పాటు పలు సమస్యాత్మక పోలి ంగ్ కేంద్రాలుగా గుర్తించిన పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి పోలింగ్‌స్టేషన్ వద్ద పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఏ చిన్న పొరపాటు జరగినా తక్షణమే స్పందించాలని సూచించారు. ఎక్కడ ఎలాంటి ఘ టనలు చేసుకోకుండా బందోబస్తు చేపట్టాలన్నారు. ఆయన వెంట ఏసిపి కిరణ్ కుమార్, పట్టణ సీఐ ప్రేమ్ కుమార్ ఉన్నారు.



ఎమ్మెల్యేగా వినయ్‌రెడ్డిని గెలిపించండి

- ఓయూ విద్యార్థి జెఎసి నాయకులు

నవతెలంగాణ-ఆర్మూర్

నియోజక వర్గ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ అభ్యర్థి పొద్దుటూరి వినయ్ రెడ్డిని గెలిపించాలని ఓయూ విద్యార్థి జేఏసీ నాయకులు తెలిపారు. ఉస్మానియా యూనివర్శిటీకి చెందిన విద్యార్థి జేఏసీ నాయకులు వారం రోజులుగా నియోజక వర్గంలోని ఆర్మూర్, నందిపెట్, మక్లూర్, ఆలూరు, డొంకేశ్వర్ మండలా లలోని పలు గ్రామాల్లో పర్యటించి కాంగ్రెస్ అభ్యర్థి వినయ్ రెడ్డిని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నీళ్ళు,నిధులు, నియామకాల నినాదంతో కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో నీళ్ళ పేరు తో కాళేశ్వరం ప్రాజెక్ట్ కడితే మేడిగడ్డ, అన్నారం బ్యారేజ్‌లు కుంగిపోతున్నాయన్నారు. మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగా ణను దాదాపు నాలుగున్నర లక్షల కోట్ల అప్పుల పాలు చేసింది అధికార కేసిఆర్ పార్టీఅని అన్నారు. పదేళ్లుగా ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయకుండా నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని తెలిపారు. రెండేళ్ల క్రితం దాదాపు 80 వేల ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పి హడావిడిగా నోటిఫికేషన్లు విడుదల చేసి దాదాపు 15 పేపర్లు లీక్ కావడం చూస్తే కేసిఆర్ అసమర్థ పాలన అర్థమవుతుందన్నారు. గ్రూప్-1 రెండు సార్లు రద్దు, గ్రూప్-2 రెండు సార్లు వాయిదా.. ఏ ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్ ఇచ్చినా కోర్టు మెట్లు ఎక్కకుండా దరి చేరే అవకాశం లేదని తెలిపారు. కేసిఆర్ కుటుంబ సభ్యులను ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఒడిస్తేనే నిరుద్యోగుల కు ఉద్యోగాలు వస్తాయని అన్నారు. పేరుకే అభివృద్ధి చారాణా కోడికి బారా ణా మసాలా అన్నట్టు వందలాది కోట్లు ప్రచార ఆర్భాటా లు తప్ప అభివృద్ధి శూన్యం అని తెలిపారు. తెలంగాణ ప్రజల సొమ్మును జాతీయ రాజకీయాల్లో గుణాత్మక మార్పు అని పక్క రాష్ట్రాలకు కేసిఆర్ తరలిస్తున్నారని వాపోయారు. ఈ ఎన్నికల్లో కేసిఆర్‌కు ప్రత్యామ్నాయం కాంగ్రెస్ పార్టీ తప్ప మరొకటి కాదని తెలిపారు. కేసిఆర్ కుటుంబం పైన అవినీతి ఆరోపణలు పదె పదే చేసిన బీజేపీ కేంద్రంలో అధికారంలో ఉన్నా కూడా చర్యలు తీసుకోకపోవడాన్ని చూస్తే బీజేపీ, బీఆర్ఎస్ రెండు ఒకటే అని తెలంగాణ ప్రజలకు అర్థం అవుతుందని తెలిపారు. ముస్లిం సోదరులు కూడా ఈ సారి కాంగ్రెస్ కు మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ ఉత్తర్ ప్రదేశ్, బీహార్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పోటి చేయడం వల్ల పరోక్షంగా బీజేపీ లాభపడిందన్నారు. కాబట్టి ముస్లిం సోదరులు, లౌకిక వాదులు, మార్పు కోరుకునే ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతు తెలపాలని అందులో భాగంగా ఆర్మూర్ నియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థి వినయ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు. ఈ పర్యటనలో ఓయూ జేఏసీ నేత అశోక్, ప్రభాకర్, మునీల్,అర్జున్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.